విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 20 జూలై 2025. 4 పేజీలు

ప్రజలతో మమేకమై ప్రజా అవసరాలను గుర్తించండి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు: అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలని ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని పేదల సంతతి కల సహకారం చేస్తారని కూటమి పాలన ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు శనివారం విడవలూరు మండలం చెవ్వుచర్ల గ్రామాలలో ఆమె తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీస వసతులు నోచుకోని గ్రామాలు అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ప్రశాంత్ రెడ్డి అన్నారు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి

విశాలాంధ్ర – ఉలవపాడు :జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ, ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవధికారి సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఉలవపాడు మండలంలోని రామాయపట్నం గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు గ్రామాలలో పేదరిక నిర్మూలన మరియు బాలల సంరక్షణ,హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందాలిని, 14 సంవత్సరాలలోపు బాల బాలికలు ఉచిత నిర్బంధ విద్యను అందుపుచ్చుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న ఉచిత సేవలను పేద ప్రజలు వినియోగించుకోవాలని,పేదరిక నిర్మూలన దిశగా దేశం కొనసాగాలని ఈ సందర్భంగా తెలియజేశారు.కందుకూరు సబ్ కలెక్టర్ పూజ మాట్లాడుతూ ప్రతి గ్రామ సడక్ యోజన పథకం కింద ప్రతి గ్రామానికి రోడ్డు వేయాలని, అర్హత ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందని పక్షాన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా పిల్లలకు సంక్షేమము కొరకు ఉన్న అంగన్వాడీ, అనన్య ,మిషన్ వాస్త్యల్య, పోస్టర్ కేర్ వంటి పథకాలు సక్రమంగా అమలు అయ్యేందుకు కృషి చేయాలన్నారు.నాపిల్లలు నాయిష్టం అనడానికి తల్లిదండ్రుల హక్కు లేదని,గర్భస్థ శిశువులకు కూడా హక్కులున్నాయని బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ మరియు బాలలపై జరిగే నేరాలకై ఫోక్సో చట్టం ప్రకారం పిల్లలకు చట్టపరమైన రక్షణ కల్పించబడుతుందన్నారు.కందుకూరు డీఎస్పీ బాలసుబ్రమణ్యం మాదక ద్రవ్యాలు , గంజాయి వినియోగించు వాటి వల్ల కలిగే అనర్థాలు మరియు చట్టపరమైన చర్యలు గురించి వివరించారు.అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది,విద్యా శాఖ, పోలీసు శాఖ మరియు డీఎల్ఎస్ఎ సిబ్బంది వారు చేసే కార్యక్రమాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఇవి ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆకట్టుకున్నాయి. రామాయపట్నం హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అధ్యక్షత వహించగ కార్యక్రమంలో కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి బి రూపశ్రీ,కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి శోభ,సింగరాయకొండ,కందుకూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు,సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, మండల తహసీల్దార్,కోర్టు సిబ్బంది, న్యాయ సేవా సహాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం ఎంతో సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం జరిపే స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పంచాయతీలు,మున్సిపల్ కేంద్రాల్లో పనిచేసే 25 మంది పారిశుధ్య కార్మికులతో కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై, వారి సాధక భాదలు తెలుసుకుని వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా నిద్ర లేవకముందే పారిశుధ్య కార్మికుని భాధ్యతలు మొదలవుతాయన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే మొదటి వ్యక్తి పారిశుధ్య కార్మికుడేనని అన్నారు. గత ఆరు నెలలుగా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన భూమిక పారిశుధ్య కార్మికులదేనన్నారు. అనేక వ్యాధులకు మూల కారణమైన సైడు కాలువల చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. అందుకనే వారితో సమావేశమై,వారిని సన్మానించడం సముచితమని భావించి కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. జిల్లాలో స్వచ్ఛతా

2లో

పేద చిన్నారులను ఎమ్మెల్యే సోమిరెడ్డి దత్తత

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: నెల్లూరులోని వేదాయపాలెం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు వర్షిత, యోగేంద్రకు దుస్తులు, పరుపు, దిండ్లు, దుప్పట్లు, చెప్పులు, ట్రంకుపెట్టె, పుస్తకాలు తదితర విద్యా సామగ్రి అ సోమిరెడ్డి అందించారు. ఉన్నత చదువుల వరకు అండగా ఉంటామని బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూసీఎం చంద్రబాబు నాయుడు విజన్ తో చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకున్నారు. ముత్తుకూరుకు చెందిన మల్లిక వర్షిత(మనుబోలు మండలం వీరంపల్లికి చెందిన చింతగుంట యోగేంద్ర(8వ తరగతి)ఇద్దరూ నిరుపేద కుటుంబాలకు చెందినవారు గిరిజన బాలిక వర్షిత కాలివేళ్లు నలిగిపోయి వుండగా, టపాసులు కాలుస్తూ ఎస్సీ బాలుడు యోగేంద్ర చేతి వేళ్లు కోల్పోయాడు . ఈ ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకుని గురుకుల పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా వారికి అవసరమైన సామగ్రి అందజేశాను ఇద్దరు చిన్నారులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన సమయంలో జన్మభూమి కార్యక్రమం చేపట్టారు జన్మభూమి కార్యక్రమం అప్పట్లో విజయవంతంగా జరిగింది.ప్రజలకు రోడ్లు, భవనాలు వంటి వసతులు ఏర్పడినాయిఇప్పుడు చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, సంస్థలను పీ4లో భాగస్వాముల్ని చేస్తున్నారు పీ4లో భాగంగా

2

కావలి హౌసింగ్ గోడౌన్ లో సిమెంటు స్టీల్ మాయం

విశాలాంధ్ర-కావలి : పోలీసులకు ఫిర్యాదు చేయాలని కావలి ఆర్డీవో వంశీకృష్ణ కు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు అవినీతిపరులను నీతివంతులుగా మార్చే పైలెట్ ప్రాజెక్టును హౌసింగ్ అధికారులు కావలి నుండి ప్రారంభించారని బిజెపి నేత మిడతల రమేష్ ఆర్డిఓ కు వివరించారు. 6000 బస్తాలు సిమెంటు 24 టన్నుల స్టీలు కావలి గోడౌన్ లో మాయమైందని హౌసింగ్ అధికారులు ధృవీకరించారు. గోడౌన్ లో లేని సిమెంటును లబ్ధిదారులకు ఇస్తున్నట్లు 3400 బస్తాలు సిమెంటుకు అధికారులు ఆమోదం తెలిపారు. కావలిలో నిర్మాణాలు పూర్తయినా స్లాబ్ లెవెల్ వరకు పూర్తయిన గృహాలకు సిమెంట్ అవసరమని ఆ లబ్ధిదారుల పేరుతో సిమెంట్ ను ఆన్లైన్లో అప్రూవ్ చేశారు.. ఆ ఆధారాలను ఆర్ డి ఓ కు బిజెపి నేతలు సమర్పించారు.ఈ ఆన్లైన్ గ్యాంబ్లింగ్ వలన అధికారులు లో అవినీతి లేదని అందరూ నీతిపరులని ఆన్లైన్ లో కనబడుతూ ఉంటుంది.

ఇప్పటికే అసంపూర్ణ గృహాలు తలుపుల ద్వార బందరాలు .కిటికీలు మరియు లెట్రిన్ సౌకర్యం లేకుండా ఫైనల్ బిల్లులు చేయడంతో బీసీ ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు తీరని అన్యాయం జరిగింది. బీసీ ఎస్సీలకు 50 వేల రూపాయలు ఎస్టీ లబ్ధిదారులకు 75 వేల రూపాయలు అదనపు ఆర్థిక సహాయాన్ని కూటమి ప్రభుత్వం ఇస్తుంది. అధికారుల అవినీతి మూలంగా బీసీ ఎస్సీ ఎస్టీ అసంపూర్ణ గృహాల లబ్ధిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని కోల్పోయారు లబ్ధిదారులు కోరని సమ్మతించని ద్వారబంధనాలు ఇతర మెటీరియల్ గోడౌన్ లోనే మిగిలివున్నాయి. అయితే లబ్ధిదారుల నుండి ఈ మెటీరియల్స్ కు అయ్యే ఖర్చును హౌసింగ్ శాఖ వసూలు చేసుకుంది. నివాసయోగ్యం కాని గృహాలు నిర్మింపబడ్డాయి. పేదలందరికీ ఇల్లు ప్రధాని మోడీ సంకల్పాన్ని దెబ్బతీశారు. కేంద్ర నిధులను ఇష్టం వచ్చినట్లు దుర్వినియోగం చేశారు. ఈ అంశాలపై పోలీస్ కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని రెవెన్యూ మ్యాజిస్ట్రేట్ కు రమేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,జిల్లా టెలికం అడ్వైజరి కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర , వల్లెపు తిరుపతయ్య,దేవండ్ల రాకేష్, మెదరమెట్ల మణిదీప్, నెల్లూరు సుభాష్,పైడిమని ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలువాయిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర -కలువాయి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలువాయి మండలంలో ప్రతి మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో హై స్కూల్ విద్యార్థులు అందరూ ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ర్యాలీ నిర్వహించారు. కలువాయి బస్టాండ్ నందు మానవహారం నిర్వహించారు గ్రామంలోని ప్రతి అంగడికి తిరిగి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడ వద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ ఎంపీడీవో జీవీ రమేష్ బాబు మాట్లాడుతూ కలువాయి మండలంలో ప్రతి గ్రామపంచాయతీని సింగల్ యూస్ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి శేషగిరి బాబు, మండల ప్రజా పరిషత్ సీనియర్ సహాయకులు మలి శెట్టి రమేష్ బాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్ అలీ,పంచాయతీ కార్యదర్శి ఎన్ సుధాకర్, ఎన్సిసి పెంచల పుల్లయ్య, ఏపీవో సునీల్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ ఎంసి ఓ జి వినయ్ కుమార్ మరియు పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వార్ల కళ్యాణం

స్వామి వారి నిత్య అన్నదానపథకాని కి రూ1,31,250 వితరణ

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం సం దర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం, గం.10.30.కి వార్లకు కళ్యాణోత్సవం,మరియు సాయంత్రం గం.5.30.లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్చరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ వైభవం గా నిర్వహించడమైనది స్వామివారి నిత్యాన్నదాన పథక మునకు కడప టౌన్ వాస్తవ్యులు శ్రీ పెరుబోట్ల పద్మనాభయ్య, త్రిపుర కుమారి గార్లు రూ. 1,00,000/ - (అక్షరములా ఒక లక్ష రూపాయలు మాత్రమే).మరియు శ్రీపొట్టి శ్రీరాము లు నెల్లూరు జిల్లా, సైదాపురం మండలం, ఊటుకూరు వాస్తవ్యులు మలినేని సాయి తేజ తండ్రి శ్రీరాము లు, తల్లి లక్ష్మీ రూ. 31,250/ - నిత్య అన్నదాన పథక మునకు నగదు రూపం లో ఉపకమిషనర్ కార్యనిర్వాహణా ధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి కి అందజేశారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి

ఈ శనివారం ఆదాయం రూ8,54,723రూ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 8,54,723రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహనాదికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ5,300లు, కుంకుమార్చన ద్వారా రూ16,000లు , తలనీలాలద్వారా రూ34,250లు,వాహన పూజల ద్వారా రూ. 3,060లు, ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 2,09,4 00లు, స్థల పురాణం ద్వారా రూ. 680లు,రూముఅద్దెలు ద్వారా రూ. 29,910లు, కవర్లు ద్వారా రూ. 9,750 లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,16,760లు,అన్న ప్రసాదముద్వారా రూ 3,14,497రూపాయలు, ఇతర విరాళాలు.రూ, 14,116లు, వివాహముల ద్వారా రూ 1,000లు,మొత్తం 8,54,723 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు: సామాజికవేత్త మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వెంగళరావు నగర్ గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని తెలిపినారు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను నియంత్రించి గుడ్డ సంచులు అలాగే శుభకార్యాల్లో దోనెలు విస్తర్లు అరిటాకులను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి మరో అతిథి ప్రగతి గ్రామీణ బ్యాంక్ విశ్రాంత బ్యాంక్ మేనేజర్ జైపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పాఠశాలలో వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ విద్యాబుద్ధులు నేర్చుకుని ఎదగాలని కోరినారు పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ సుధాకర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటినారు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై అవగాహన పెంచుకొని ఆరోగ్య కరమైన జీవన విధానాన్ని పెంపొందించుకొని మహాత్మా గాంధీ కలలు కన్నా స్వచ్ఛభారతావాన్ని నిర్మించుకోవాలని కోరినారు

చంద్రబాబు చేసిన అబద్ధపు హామీలపై మండిపడ్డ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రాంజీ నగర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోరీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో నెల్లూరు నగర నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వీడియో సందేశాన్ని పార్టీ కార్యకర్తలు, ప్రజలు వీక్షించారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కోడ్ పోస్టర్ ను.వైయస్ఆర్సీపీ నాయకులతో కలిసి.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు అలివికాని హామీలు ఇచ్చిఈరోజు ప్రజలను నట్టేట ముంచారని.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఈ రోజు ప్రజలకు చంద్రబాబు నాయుడు కుంటి సాకులు చెబుతున్నారని.. ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి తప్పు చేశామన్న భావన ప్రజలందరిలో ఉందని మరోసారి ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, వైఎస్ఆర్పీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త కార్యదర్శులు పేర్నేటి కోటేశ్వర రెడ్డి, కొణిదల సుధీర్, బాలకృష్ణారెడ్డి, వైఎస్ఆర్పి మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులు హంజా హుస్సేనీ, రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల, 46 డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్, 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, 8వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి దేవి,50 డివిజన్ కార్పొరేటర్ జయలక్ష్మి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రావూఫ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు అశ్రిత్ రెడ్డి, సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్, డివిజన్ ఇన్చార్జిలు, వైఎస్ఆర్పి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

జె.బి డిగ్రీ కళాశాలలో

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి: జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతి నెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (థీమ్: ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయుట) కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు ప్లాస్టిక్ నిర్మూలనకు సంబంధించిన నినాదాలు పలుకుతూ ర్యాలీగా బయలుదేరి కళాశాల గ్రంథాలయ ఆవరణలో సమావేశమై స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం ద్వారా వచ్చే అనర్థాల గురించి వివరించారు.అదే విధంగా జువాలజీ విభాగిపతి డా. రమణారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ లోని రకాల గురించి మరియు నిత్య అవసరాలకు అనుగుణంగా ప్లాస్టిక్ ఉపయోగాల గురించి వివరించి వాటిని తగ్గించడం లేదా నివారించడం వలన పర్యావరణ కాలుష్యాన్ని తొలగించి జీవన ప్రమాణాలను పెంచవచ్చని తెలియజేశారు. అపరిమితంగా ప్లాస్టిక్ వాడుట ద్వారా కలిగే సముద్ర కాలుష్యం వలన జలచరాలకు ముప్పు వాటిల్లుతుందని వివరించారు. తదుపరి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్. ఎస్., ఎన్. సి. సి. మరియు మిగిలిన విద్యార్థులందరూ కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డా.ఆర్.మాల్యాద్రి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ (పి.నాగేశ్వర రావు, ఆయుబ్ అహ్మద్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి , జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి. సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు.

గిఫ్ట్ స్కీమ్‌లో బహుమతులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఆర్టీ సి డిపోలో వేంకటగిరి, గూడూరు తిరిగె బస్సు సర్వీసుల్లో అమలు చెస్తున్న ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్ లో లక్కి డిప్ ద్వారా ఎంపిక చేయ బడిన విజేతలకు డిపో మేనేజర్ వై అనిల్ కుమార్,చేతుల మీదుగా బహుమతులు అందజేసారు.

పారిశుధ్య కార్మికులను సన్మానించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలసి కృషి చేద్దామన్నారు. అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించే విధంగాప్రజలకుఅవగాహన కలిగించా లన్నారు. పారిశుధ్య కార్మికులకు విరివిగా బ్యాంకు రుణాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామీణ ప్రజల త్రాగు నీటి, పారిశుధ్య సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయుటకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు గ్రామ స్థాయిలో త్రాగు నీటి పారిశుధ్య సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయుటకు గానుజిల్లా పంచాయతీఅధికారి కార్యాలయంలో టోల్ ఫ్రీనెంబర్1800 425 0017ఏర్పాటు చేసినట్లుగా కలెక్టర్ తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలకు వారి వారి గ్రామాలలో ఏమైనా త్రాగునీటి మరియు పారిశుధ్య సమస్యలు ఉన్న ఈ నెంబర్ కు ఫోన్ చేసి వారి సమస్యలు తెలియజేసిన, సంబందిత అధికారులు తక్షణమే స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, ప్రజలందరూ ఈఅవకాశాన్నివినియోగించుకోవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను శాలువా తో సన్మానించి వారికి అవసరమైన రక్షణ పరికరాల కిట్లను అందజేశారు. అదేవిధంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తమ వంతు సేవలందించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గోను చిట్టిబాబు, గులాం షఫీ అహ్మద్, గద్దం శశి తదితరులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డి పి ఒ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద చిన్నారులను ఎమ్మెల్యే సోమిరెడ్డి దత్తత

(మొదటి పేజీ తరువాయి) సర్వేపల్లి నియోజకవర్గంలో అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న గిరిజన కాలనీలనుపామాయిల్ ఫ్యాక్టరీలు దత్తత తీసుకునేలా ప్రయత్నిస్తున్నాం మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యాపరైన సహకారం ఇచ్చి గిరిజనుల స్థితిగతుల్లో మార్పులు తెచ్చే ప్రయత్నంలో దాతలసహకారాన్ని కోరుతున్నాం పీ4 కార్యక్రమంలో భాగంగా మేం చేపట్టిన చర్యలకు ఫలితాలు వస్తున్నాయి దేవరదిబ్బ గిరిజన కాలనీ చిన్నారులు బడికి వెళ్లడం కోసం ఎస్ఇఐఎల్ కంపెనీ బస్సు ఏర్పాటు చేసిందిముత్తుకూరు హైస్కూలును మోడల్ స్కూలుగా తీర్చిదిద్దే ప్రయత్నానికిమంచి స్పందన లభిస్తోంది..రెండు రోజుల్లో నటుడు మోహన్ బాబు కుమార్తె మంచు లక్ష్మి స్కూలు పరిశీలనకు రాబోతున్నారు సర్వేపల్లి నియోజకవర్గంలో పరిశ్రమలు నిర్వహిస్తున్న కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులను ఈ ప్రాంతానికి ఖర్చు పెట్టాలని కోరుతున్నాం పరిశ్రమల కాలుష్యం భరిస్తున్న మా ప్రాంత ప్రజల అవసరాలను తీర్చేందుకు సీఎస్ఆర్ నిధులనువినియోగించాలనివిన్నవిస్తున్నాం అని సోమిరెడ్డి అన్నారు

శ్రీ సంస్కృతి స్కూల్ లో ఇన్వెస్టిచర్ వేడుకలు

విశాలాంధ్ర- కందుకూరు : కందుకూరు పట్టణంలోని శ్రీ సంస్కృతి స్కూల్ లో పట్టాభిషేక వేడుకలో నూతన విద్యామండలి సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాయకత్వ లక్షణాలు శక్తి యుక్తులతో బలమైన 800మంది యువ విద్యార్థులతో కూడి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగ రాజు డిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ దిల్ నషీన్ కు ఘన స్వాగతం పలికారు. సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగ రాజు మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులను తీర్చి దిద్దడంలో యాజమాన్యం కృషిని అభినందించి, కొత్తగా నియమితులైన విద్యార్థి నాయకులను వారి పాత్రలు బాధ్యతలను సూచిస్తూ బ్యాడ్జ్ లు, సాషెస్ లు మరియు జెండాలను అందజేసి, పాఠశాల విలువలను కాపాడతామని, క్రమశిక్షణ ను మరియు విధులను చిత్త శుద్ధితో నిర్వర్తిస్తామని హెడ్ బాయ్, హెడ్ గర్ల్ మరియు ఇతరులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సురేంద్ర వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, కో-ఆర్డినేటర్ శకుంతల, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్ద పీట: ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర- జలదంకి: కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని జలదంకి మండలం చామదల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మండలం, గ్రామ నాయకత్వంలో, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల సారథ్యంలో, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామం ,వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తన అనుభవంతో సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. ఆగస్టు 15 నుండి అక్క చెల్లెమ్మల కోసం జిల్లావ్యాప్తంగా తిరిగేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు ఒంటేరు జయచంద్రారెడ్డి, పొన్నూరు భాస్కర్ రెడ్డి, మునగాల వెంకటేశ్వర్లు రెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపయోగంగా కియోస్కులు

సచివాలయాల్లో మూలన పడిన వైనం - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుచేసి కియోస్కులను ఏర్పాటు చేసింది, మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో ఇప్పుడు అలంకారం ప్రాయంగా మిగిలిపోయాయి, ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక కియోస్కుని ఏర్పాటుచేసి, వీటి ద్వారా రైతులు తమకు కావలసిన ఎరువులు విత్తనాలు తదితర వాటిని సంబంధించిన వివరాలు నమోదు చేసే ప్రక్రియ వీటిలో ఉండేది, ఇప్పుడు మాత్రం కలువాయి సచివాలయం 2 లో ఒక మూలన పడి ఉండాయి, ఇప్పటికైనా వీటిని వినియోగం తీసుకురావాలని, రైతులు కోరుకుంటున్నారు.

గుడ్డ సంచులు ముద్దు- ప్లాస్టిక్ వద్దు

విశాలాంధ్ర -రాపూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతి నెల 3 వ శనివారం జరిపే కార్యక్ర మంలో ఈ శనివారం ప్రభుత్వం నిర్దేశించిన ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూ షన్ నాకు సంబంధించి రాపూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి రవీంద్రబాబు మద్దుల మడుగులో గుడ్డ సంచులు ముద్దు ప్లాస్టిక్ వద్దు అనే నినాదాలతో సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ రేంజ్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ ఏరి వేసి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించా లన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి రవీంద్రబాబు, డిప్యూటీ రేంజర్లు పిచ్చిరేడ్డి,ఖాజా రసూల్,సెక్షన్ అధికారులు చక్రపాణి, చంద్రశేఖర్, చరణ్,రాపూరు బీట్ అధికారులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పోరాటానికి సంఘీభావం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివి శ్రీనివాసరావు సంఘీభావాన్ని మద్దతుని తెలియజేశారు. నెల్లూరుగాంధీ బొమ్మ సెంటర్ వద్ద మున్సిపల్ కార్మికులను కలిసి వారి మద్దతును తెలియజేశారు. కార్మికుల ఐక్యంగా పోరాడితే విజయం తప్పక సాధించి తీరుతారని, అంతిమ విజయం కార్మికుల దేనని తెలిపారు. మున్సిపల్ కార్మికుల పోరాటానికి సిపిఎం ఎల్లవేళలా అండగా ఉంటుందని కార్మికులకు భరోసానిచ్చారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి భారీ ర్యాలీ ఏసీ సుబ్బారెడ్డి సెంటర్, నర్తకి సెంటర్, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడు రోజుల నుండి కార్మికులు విధులు బహిష్కరించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించమని వీధుల్లో తమ నిరసనను తెలియజేస్తూ తిరుగుతుంటే పురపాలక శాఖ మంత్రి నారాయణ ఉత్సవాలలో పాల్గొనడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరావు, నగర నాయకులు పి సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, అత్తిమూరి శ్రీనివాసులు, రూరల్ నాయకులు సుధాకర్ శివాజీ, మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్,మట్టిపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అందరూ చెట్లను పెంచాలి: ఏపిడి

విశాలాంధ్ర- కందుకూరు : స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం మండలంలోని మాచవ రంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని చెప్పారు. వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు చెట్లు పెంచాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలంటే చెట్లను పెంచడం ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నెల్లూరులో హత్యకు గురైన రౌడీ షీటర్

విశాలాంధ్ర క్రైమ్- నెల్లూరు : నెల్లూరు నగర పరిధి భగత్ సింగ్ కాలనీ సమీపంలోని జగనన్న లేఔట్ లో రౌడీ షీటర్ వంశీకృష్ణ దారుణ హత్యతెల్లవారుజామున ఇంట్లోకి ప్రవేశించి వంశీకృష్ణ హతమార్చిన గుర్తు తెలియని వ్యక్తులు గత రాత్రి స్నేహితులతో కలిసి ఇంట్లోనే మృతుడు మద్యం సేవించినట్లు సమాచారం. స్నేహితుల మధ్య రేగిన వివాదం కారణంగానే స్నేహితులే హతమార్చి ఉండవచ్చు అన్న అనుమానం. నవాబుపేట పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని విచారణ చేపట్టారు.

టిటిడి అధ్వర్యంలో చెన్నకేశవ స్వామికి కుంకుమార్చన

విశాలాంధ్ర-మనుబోలు : తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ సహకా రంతో మనుబోలు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని చెన్నకేశవ స్వామి ఆల యంలో శుక్రవారం వైభవంగా కుంకుమార్చన కార్యక్రమం ముగిసింది. మూడు రోజుల నుంచి ఈ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భక్తి ప్రవచనాలు ఉపన్యాసాలు వినిపించారు. సంగీత కచేరి టీచర్ లావణ్య ఆధ్వర్యంలో అన్నమాచార్యుల సంకీర్తనలు మూడు రోజులు పాటు ఆలపించారు. అర్చకులు కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్థానిక మహిళల చేత కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందు ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలుగా కాంద్ర నరసయ్య పరిమళ ప్రభాకర్, మేడబల్లి నరసయ్య, పరిమళ బుజ్జమ్మ, చీళ్ళ వెంకటరమణమ్మ, మేచర్ల పెంచలమ్మ, చింతల పెంచలమ్మ, జాయమ్మా, మరియు భజన బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

చికెన్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కావలి: కావలి పట్టణం వైకుంఠ పురంలో నూత నంగా ఏర్పాటు చేసిన చికెన్ షాప్(క్వాలిటీ కట్స్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా నిర్మించిన చికెన్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి . కావలి పట్టణ ప్రజలకు నాణ్యమైన చికెన్,మటన్, ఫిష్ ను సప్లై చేయాలని కస్టమర్ మనసును గెలుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు.. షాపు ఓపెనింగ్ కి వచ్చిన ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు...ఈ కార్యక్రమంలో షాప్ యాజమాన్యం కుటుంబ సభ్యులు,వైకుంఠపురం టిడిపి నాయకులు కార్యకర్తలు కావ్య అభిమానులు భారీగా పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్ర మంలో భాగంగా నేడు "ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన"అనే అంశంపై జిల్లా పోలీసు కార్యాలయం నుండి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించి, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్స్ వద్ద "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించి, ప్రజల్లో, పాఠశాలలు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డీఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, టౌన్ డీఎస్పి డీస్పీ సింధు ప్రియ, ఏఆర్ డీఎస్పి చంద్రమోహన్, ట్రైనింగ్ డీఎస్పి శివప్రియ ,టౌన్ సీఐలు,ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

ముత్తుకూరులో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర- ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మనలను అన్ని పంచాయతీల పరిధిలో నిర్వహించినట్టు శనివారం ఎంపీడీవో నాగమణి తెలిపారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఇ ప్రధానంగా ప్లాస్టిక్ వాడకం కారణంగా కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని ఆమె తెలిపారు. ప్లాస్టిక్ ని వారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల అవి నశించిపోయే గుణం లేనందున వాటి వల్ల ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకో

విశాలాంధ్ర- కందుకూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పై ఎర్రగొండపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అనవసరంగా నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకోబోమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే హెచ్చరించారు. తాటిపర్తి చంద్రశేఖర్ లాగా పదవి కోసం పది పార్టీలు మారే మనస్తత్వం వర్ల రామయ్య కాదని నీతికి , నిజాయితీకి మారుపేరుగా వర్ల రామయ్య నిలిచారని మోషే గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి తో ఎస్సీ వర్గీకరణ విషయం మీద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాన్ని కూడా చెప్పించలేని కుహనా నాయకులారా మీరా వర్ల రామయ్యను విమర్శించేది అని చంద్రశేఖర్ పై మోషే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ప్లాస్టిక్ వద్దు -పేపర్ బ్యాగ్ లు ముద్దు

పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- కందుకూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పేపర్, జ్యూట్ బ్యాగులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కందుకూరు పట్టణం లోని వాసవి కళ్యాణ మండపం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వాసవి కళ్యాణ మండపం వద్ద నుండి ప్లాస్టిక్ వద్దు , పేపర్ బ్యాగ్ లు ముద్దు నినాదాలతో ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ఈ ర్యాలీలో మున్సిపల్ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్థానికులకు స్వయంగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ముందుగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మరియు డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, కోట నరసింహం, చక్కా కేశవ్, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఉమామహేశ్వరావు, శ్రీకాంత్, కాకుమాని ప్రవీణ్, ఇన్నమూరి నరసింహం, పాదర్తి నారాయణ, ముచ్చు శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, తదితర నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వాగులో అక్రమ కట్టడాన్ని నిలిపివేసిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర- కలువాయి : శనివారం రోజు దర్జాగా వాగు పోరంబోకు భూమి కబ్జా అనే వార్త విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో ప్రచురితం అవడంతో మండల తాసిల్దార్ శ్యాంసుందర్ రాజ స్పందించి కలువాయి మండలం వెరుబట్లపల్లి గ్రామం నందు వాగు పోరంబోకు భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ కట్టడాన్ని శనివారం వీఆర్వో జయరామయ్య, ఆర్ ఐ సునీల్ నిలుపుదల చేశారు. ఇంటిని నిర్మిస్తున్న ఎన్ఆర్ఐ కుటుంబం నెల్లూరులో ఉండి ఇక్కడ పని వాళ్ళ చేత నిర్మాణాన్ని చేపట్టారని రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన వాగు పోరంబోకు భూముల లో అక్రమ నిర్మాణ కట్టడాలను ఉపేక్షించేది లేదని వారు తెలిపారు. తిరిగి నిర్మాణం చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయంలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర "

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : శ్రీ పొట్టి శ్రీరాము లు నెల్లూరు జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి కార్యాల యములో రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాలు మేరకు ప్రతి నెల 3 వ శనివారం నిర్వహిస్తున్న" స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్రలో భాగముగా డిఎంహెచ్ ఓ కార్యాలయము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. వి. సుజాత ఆధ్వర్యములో పరిసరాల పరిశు భ్రత ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమము నిర్వహించడమైనది.ఈ కార్యక్రమములో భాగముగా తొలుత స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేసి,తదుపరి కార్యాలయము ఆవరణములో ప్లాస్టిక్ వ్యర్థాల తొలిగించి, చెట్లకు పాదులు చేసి నీరు పట్టడమైనది.ఈ సందర్భముగా జిల్లా వైద్య శాఖ అధికారి డా. వి. సుజాత మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసిపోయి నేల సారాన్ని తగ్గిస్తాయన్నారు ఈ కార్యక్రమములో డిఎల్ ఏటిఓ డా. షేక్ ఖాదర్ వలి,డిపిఎమ్ఓ డా. రమేష్, డిఎంఓ హుసేనమ్మ, డెమొ కె కనకరత్నం, న్యూక్లియస్ వైద్యాధికారి డా. సురేంద్ర, డియెస్ ఓ డా. బాస్కర్, హెచ్‌డబ్ల్యూసి వైద్యాధికారి డా. బ్రంహేశ్వర్ నాయుడు,ఏ ఓ నిశాంత్ రెడ్డి, హెచ్ఇఓనరసింహరావు, డిప్యూటీ హెచ్ఇఓ వేంకటేశు, ఏఎంఒ నాగార్జున,ఆఫీసు సూపరింటెండెంట్లు వేంకటేశ్వరరావు, విజయకుమారి వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కే నాగూర్ వలి

విశాలాంధ్ర -కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కందుకూరు నందు స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం ప్లాస్టిక్ కాలుష్య నివారణ ముగింపు అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కె నాగూర్ వలి మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం మానవులకు మరియు పర్యావరణానికి ఎలా హాని చేస్తుందో వివరించారు. కళాశాల సివిక్స్ ఆధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ అనేక అగ్ని ప్రమాదాలకు కారణమవుతుందని కావున అందరూ జూట్ మరియు క్లాత్ బ్యాగులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె నాగూర్ వలి తెలియజేశారు.

వలేటివారిపాలెంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండలకేంద్రం అయిన వలేటివారిపాలెం సచివాలయం ప్రాంగాణంలో శనివారం సర్పంచ్ సాదు శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ నరేంద్ర దేవ్ హాజరైనారు ఈ సందర్భంగా ఎంపీడీఓ నరేంద్ర దేవ్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా తగ్గించాలని, విందు వినోద వివాహాలు తదితర ఫంక్షన్ లోనూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను మానుకొని ఆరోగ్యాన్ని,పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ప్రధానంగా ప్లాస్టిక్ వాడకం కారణంగా కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని తెలిపారు. ప్లాస్టిక్ ని వారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల అవి నశించిపోయే గుణం లేనందున వాటి వల్ల ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు.కార్యక్రమం అనంతరం మండల కార్యాలయాల దగ్గర మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాదు శ్రీలత, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య అకాడమీ-అరసం లిటరరీ ఫోరం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కేంద్ర సాహిత్య అకాడెమీ, అభ్యుదయ రచయితల సంఘం నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం, 18వ తేదీ ఉదయం 10 గంటలకు దొడ్ల కౌశల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) లో "25 సంవత్సరాల తెలుగు సాహిత్యం - ఒక పరిశీలన (2001-25) అనే సాహితీ సదస్సు జరిగింది. సభకు అరసం ఉపాధ్యక్షులైన టి.వి. రామకృష్ణ అతిథులకు స్వాగత వచనాలు పలికారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.వి.రమ ణారావు సభకు స్వాగతం పలికి వక్తలను, వారు ప్రసంగించబోయే అంశా లను ప్రస్తావిస్తూ , ఇలాంటి సదస్సులు విద్యార్థినులకు అనేక సాహిత్య విషయాలపై అవగాహనను కల్పిస్తాయని తెలిపారు. ఈ సాహిత్య సదస్సుకు సమన్వయకర్తగా అరసం జిల్లా ఉపాధ్యక్షులు డా.టేకుమళ్ళ వెంకటప్పయ్య వ్యవహరించారు. ముందుగా డా. పెరుగు రామకృష్ణ పాతికేళ్ళ తెలుగు సాహిత్యంలో వచన కవిత అంశంపై ప్రసంగం చేస్తూ కుందుర్తి వచన కవితకు చేసిన అనంత కృషిని వివరించారు. అలాగే ఈ తరం కవులైన రేఖాజ్యోతి, లంక సాంబ మూర్తి కవిత్వానికి ఇచ్చిన స్వీయ నిర్వచనాలను చెప్పి, 2001 నుండి వచన కవిత్వ ఛందస్సులో ఎన్నడూ యెరుగని అపూర్వ ప్రయోగాలు జరిగాయని, ఈ కాలం అనేక కవిత్వోద్య మాలకు, అస్తిత్వ వాదాలకు కేంద్ర బిందువయిన విధానం వివరించారు. తర్వాత వక్త కేంద్ర సాహిత్య అకాడెమీ బాలసా హితీ పురస్కారం అందుకోబోతున్న డా.గంగిశెట్టి శివకుమార్ బాల సాహిత్య ఆవిర్భావ వికాసాలు వివరించి, బాల సాహిత్య ప్రయోజనం, పరమార్థం గ్రహించవలసి యున్నదని తెలిపారు. 2001 నుండి వచ్చిన పత్రికలు, బాల సాహిత్యం ఎలా వికాసం చెందినదీ తెలిపి, దీనివల్ల విద్యార్థులు మోసం, కుళ్ళు, కుతంత్రాలు లేకుండా జీవితాన్ని ఎలా ప్రగతిపథంలో నడుపు కోవచ్చు ఉదాహరణ పూర్వకంగా వివరించారు. తర్వాతి వక్త అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి డా.కె.కరుణశ్రీ కథా సాహిత్యాన్ని ఎలా ఈ పాతికేళ్ళలో క్రమ వికాసం పొందినదో ప్రముఖ రచయితల పేర్లు ఉటంకిస్తూ వివరించారు. ఒక చిన్న కథను ఉదాహ రణగా చూపిస్తూ దానిలో ఎత్తుగడ, ఆసక్తి, వికాసం, ముగింపు ఎలా ఉండాలో వివరించారు. చివరలో డా.టేకుమళ్ళ సాహిత్య అవగా హనకు తోడ్పడే రచనలన్నీ వాటిల్లో కొద్దిపాటి తరతమ భేదా లున్నా విమర్శ రచనలే అని, నాటి నుంచీ నేటివర కూ విమర్శనా రంగంలో వచ్చిన విధా నాలు, ఆలం కారిక, మార్క్సిస్టు విధానా లను, లోపాలను వివరించి ఈ రంగం ఇంకా అభివృద్ధి చెందవల్సి ఉన్నదని అభిప్రాయ పడ్డారు. సభలో తెలుగు, హిందీ ఆచార్యులు డా.కె.వి. సత్యనారాయణ, డా.ఎస్.సురేంద్రలు ,రచయితలు పాయసం సుబ్రహ్మణ్యం, రాజేంద్ర సింగ్, పోలవరపు నరసింహా రావు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు. టి.వి.రామకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది.

ప్రభుత్వ నూతన భవన సముదాయంను

పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని ప్రారంభానికి ముస్తాబు అయిన తాహిసిల్దార్,సబ్ ట్రెజరి,సబ్ రిజి స్ట్రార్ నూతన భవన సముదాయంను శనివారం నెల్లూరు జిల్లా ఆర్డీఓ నాగ జ్యోతి అనుషా పరిశీలించారు.వీరి వెంట తాహిసిల్దార్ నరసింహం, ఆర్ ఐ రవి తేజ, రెవె న్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మనుబోలు బాలికలు రాష్ట్ర స్థాయికి ఎంపిక

విశాలాంధ్ర- మనుబోలు: యోగా దినోత్సవం పురస్కరిం చుకొని ఈనెల 12వ తేదీన జిల్లా స్థాయిలో నెల్లూరులో నిర్వహించిన పోస్టర్, స్లోగన్ వంటి పోటీ లలో మనుబోలు గ్రామానికి చెందిన తంబరపు లక్ష్మీ సాహితి, బండి కట్టు ఉషా రాణి ఇరువురు రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. లక్ష్మీస్ సాహితి పోస్టర్ నందు ఉషారాణి స్లోగన్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో స్థానిక ఎంపీడీవో జలజాక్షి, పంచాయతీ కార్యదర్శి గరుడయ్య సచివాలయం 1 వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సాయి కుమార్ వీరిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా జరిగే పోటీలలో మన గ్రామానికి చెందిన ఇరువురు చిన్నారులు ప్రథమ స్థాయిలో ఎంపిక కావాలని కోరుకుంటున్నట్లు వీరు తెలిపారు. పది సంవత్సరాల నుండి 19 సంవత్సరాల బాలికలకు ఈ పోటీలు నిర్వహించడంతో మనుబోలు బాలికలు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన

ఆక్స్ ఫర్డ్ కాలేజ్ విద్యార్థులు



విశాలాంధ్ర- కందుకూరు: కందుకూరు పట్టణంలోని బి .ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో జాతీయ స్థాయి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ముగ్గురు విద్యార్థులు జోసా-2025 కౌన్సిలింగ్ ద్వారా ఐఐటీలలో సీట్లు సాధించారు. ఒక విద్యార్థి లో సీట్ సాధించారు. ఆముదాలపల్లి విష్ణు ప్రియ (ఐఐటీ గౌహతి)షేక్ జబీర్ సుల్తాన్ (ఐఐటి పాట్నా) .పాలకీర్తి అశోక్ (ఐఐటి ఖరగ్ పూర్) (4).కాటా వేణు గోపాల్ నీట్ పాట్నాలో సీట్లు సాధిం చారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యా యులను బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబులు ప్రత్యేకంగా అభినందించారు.